నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# వరంగల్ హనుమకొండ
సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు PAGES : 16



మంత్రి కేటీఆర్ బహిరంగ సభ కోసం ఏర్పాటు చేసిన వేదిక

- మధ్య పేజీలో

ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. నాలుగు జిల్లాల్లో రూ.383 కోట్లతో పూర్తయిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సోమవారం రామన్న రానుండగా పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. తొలుత జయశంకర్ భూపాలపల్లిలో రూ.116కోట్లతో అత్యాధునిక హంగులతో సిద్ధమైన సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం 1100మందికి దళితబంధు, 416మందికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, 4,500మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి నియోజకవర్గ లబ్ధిదారులతో సభలో పాల్గొంటారు. ఆ తర్వాత పరకాల చేరుకొని రూ.114.65 కోట్లతో మున్సిపల్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలు, మిషన్ భగీరథ ఓఆర్‌హెచ్‌ఎస్ ట్యాంకులు, ఇంటర్నల్ పైప్‌లైన్స్ ప్రారంభోత్సవంతో పాటు పలు శంకుస్థాపనలు చేసి బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం తొర్రూరులో రూ.90.92కోట్లతో మున్సిపల్ ఆఫీస్, మినీ ట్యాంక్‌బండ్ సహా పలు పనులకు శంకుస్థాపన చేసి పాలకేంద్రం సమీపంలో బహిరంగ సభలో ప్రసంగిస్తారు. చివరగా కొడకండ్లకు వెళ్లి మినీ టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి శ్రీకారం చుడతారు. ఈమేరకు ఆయాచోట్ల ఏర్పాట్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి పరిశీలించి కేటీఆర్ సభలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

*- జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ)/తొర్రూరు/పరకాల*



పరకాలలో ప్రారంభానికి సిద్ధమైన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్



పరకాల శివారులోని చలివాగు చెక్‌డ్యాం



ప్రారంభోత్సవానికి సిద్ధమైన పరకాల మున్సిపల్ కార్యాలయం



# ప్రగతి పండుగకు సర్వం సిద్ధం

ప్రారంభోత్సవాలకు నేడు మంత్రి కేటీఆర్ రాక

- పరకాలలో, భూపాలపల్లి, తొర్రూరు, కొడకండ్లలో విస్తృత పర్యటన
- నాలుగు జిల్లాల్లో రూ.383 కోట్లతో అభివృద్ధి పనులు
- భూపాలపల్లిలో సిద్ధమైన సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం
- 1100మందికి దళితబంధు, 416 డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, 4,500 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పంపిణీకి ఏర్పాట్లు
- పరకాలలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఆర్డీవో, తహసీల్ కార్యాలయాలు ముస్తాబు
- తొర్రూరులో రూ.90 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- కొడకండ్ల మినీ టెక్స్‌టైల్ పార్క్‌కు శంకుస్థాపన
- మూడు చోట్ల బహిరంగ సభల్లో పాల్గొననున్న రామన్న
- ఆయాచోట్ల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి
- సభలను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపు



పరకాల : మంత్రి కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



మడికొండ : మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

## విలీన గ్రామాల అభివృద్ధికి కృషి

- ప్రజాభీష్టం మేరకు ప్రత్యేక నిధుల మంజూరు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- 45వ డివిజన్‌లో రూ.5.42కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ

12లో

## పట్టాలే కాదూ.. ఇండ్లు కట్టించే జిమ్మేదారి నాదే..

- గరీబోళ్లకు సేవ చేయడమే నా లక్ష్యం
- బీఆర్‌ఎస్ సర్కారుకు పేదల గోస తెలుసు
- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- ఎంహెచ్‌నగర్‌లో ఇండ్ల స్థలాలకు పట్టాల పంపిణీ
- భావోద్వేగానికి గురైన మహిళ కన్నీళ్లు తుడిచిన నన్నపునేని

3



గుడిసెవాసులకు పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్

## పని చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలి

- రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేకే సర్కారుపై విపక్షాల నిందలు
- పేద వర్గాలకు అండగా సీఎం కేసీఆర్
- కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- వెల్లంపల్లి, గూడెప్పాడ్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్లు, మొగిలిచెర్లలో గోదాం ప్రారంభం

10లో

## బీఆర్‌ఎస్‌తోనే తండాల అభివృద్ధి

- గ్రామ పంచాయతీలుగా గుర్తించిన సీఎం కేసీఆర్
- గిరిజనుల రిజర్వేషన్ పెంచిన సర్కారు
- జీపీలకు వందశాతం పక్కా భవనాలకు నిధులు
- రాష్ట్ర ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలి
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది

3



భోజ్యానాయక్‌తండా జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి